క్లుప్తంగా

ఉత్సవమూర్తులకు మహా సంప్రోక్షణ



ప్రత్యేక అలంకరణలో శ్రీభూనీలా సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు

సీతంపేట : అక్కయ్యపాలెం శ్రీలలితాపీఠంలో శ్రీభూ నీలా సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహ మహా సంప్రోక్షణ గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొత్తగా తయారు చేయించిన పంచలోహ ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మహా శాంతి హోమం, పూర్ణాహుతి జరిపించారు. అనంతరం భూనీలా సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తుల ప్రతిష్ట, జీవ కళావాహన, గోదర్శనం జరిపారు. భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



నృత్యం చేస్తున్న చిన్నారులు

మురళీనగర్ : మురళీనగర్ వాకర్స్ పార్కులో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. నాగేశ్వరి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు కూచిపూడి, జానపద, పాశ్చాత్య సంగీతానికి అనుగుణంగా నాట్యం చేసి ఆకట్టుకున్నారు. పౌరాణిక నాటక కళాకారుడు ఎల్‌వీ నాయుడు కురుక్షేత్రంలోని శ్రీకృష్ణుడి రాయబారం ఘట్టంలో శ్రీకృష్ణుడి ఏకపాత్రాభినయం కళాభిమానులను మెప్పించింది. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రమౌళి, పి.చెల్వరాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



వాసు

మర్రిపాలెం : తన భర్త అదృశ్యమయ్యాడని ఓ భార్య కంచరపాలెం ఐదో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కైలాసపురంలో బి.భారతి భర్త వాసుతో కలిసి నివసిస్తోంది. వీరిద్దరు 6 నెలల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం భారతి 5వ నెల గర్భిణి. వాసు పార్ట్‌టైమ్ పనులు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 10న భర్త తనను వదిలి ఇంటి నుంచి వెళ్లిపోయాడని బుధవారం రాత్రి పోలీసులకు భారతి ఫిర్యాదు చేసింది. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం



అప్పల నరసమ్మ

మర్రిపాలెం : ఓ వివాహిత అదృశ్యమైన ఘటన కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భర్త, ఇద్దరు పిల్లలతో లంకా అప్పల నరసమ్మ కంచరపాలెం ఇందిరానగర్ – 3లో నివసిస్తోంది. ఈమె నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఓ బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తోంది. ఈ నెల 11న పనికి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆమె తల్లి సోములమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో ఏఎస్‌ఐ ఆదిరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం

సీతంపేట : స్వాతంత్ర్య దినోత్సవాన్ని విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జెండా పండగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలతోపాటు అనేకచోట్ల జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.

- లంకపల్లి బుల్లయ్య కళాశాలలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.మధుకుమార్ జెండా ఎగురవేశారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.
- ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.
- జీవీఎంసీ 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ సీతంపేట కార్మిక సంఘం, వ్యాన్ యజమాని కళాసీల యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బుజ్జి, కనకరాజు, చిన్న కొండ, పోతురాజు, కనక, నాగరాజు, అప్పారావు పాల్గొన్నారు.
- అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీలో గల మదర్ ఇండియా వెల్ఫేర్ ట్రస్టు మహిళా విభాగం ఆధ్వర్యంలో చైర్మన్ మళ్ల వెంకటరావు జెండా ఎగురవేశారు. విజయకుమార్, బండి వెంకటేశ్వరరావు, మల్ల లక్ష్మి, పేరి భార్గవి, కర్రి ఇందిర ప్రియదర్శిని పాల్గొన్నారు.
- భారత వికాస్ పరిషత్, భారత వికాస్ పరిషత్ ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా శాఖ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ఆవరణలో బీవీపీ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు జెండా ఎగురవేశారు. పరిషత్ ప్రతినిధులు రమేష్‌చంద్ జైన్, ఎం.వి.వి.సత్యనారాయణ, ఎం.వి.రాజశేఖర్, సీహెచ్.సత్యనారాయణ, పి.భాస్కరరావు, మాణిక్యాలరావు, పి.షర్మిల, ఎం.ఎస్.ఎల్. శైలజ పాల్గొన్నారు. అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎం.వి.వి.సత్యనారాయణ జెండా ఎగురవేశారు.
- అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్‌లో గల కార్మిక శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం.సునీత జెండా ఎగురవేశారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మురళీనగర్ : మురళీనగర్ వాకర్స్ పార్కులో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సైనికోద్యోగులు జీకే విశ్వనాథం, దేముడు, క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఎస్.బుచ్చయ్య, ఆర్.సత్యనాథం, భాస్కరరావు, సత్తి సునీల్ రెడ్డి, పి.చెల్వరాజు, 101 ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్ పాల్గొన్నారు.

- మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పార్కు ముఖ్య సలహాదారులు రొంగలి జగన్నాథం, సంకు వెంకటేశ్వరరావు, న్యాయవాది జె.పృథ్వీరాజు, వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పి.ప్రభావతి పాల్గొన్నారు.
- మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బి.హేమలత ఆధ్వర్యంలో ఎస్ఎంసీ అధ్యక్షురాలు బి.క్రిస్టినా, ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కేపీ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఎంసీ చైర్మన్ బి.గోపాలకృష్ణ, కేకాలనీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సాయిలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ఎంసీ అధ్యక్షురాలు కె.అరుణ జాతీయ జెండా ఆవిష్కరించారు. బాలభాను పాఠశాలలో, మాధవ విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు.

కంచరపాలెం: శాంతినగర్‌లో నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, ఫ్రెడ్డి, పీవీ రమణ, జీవీ రమణ, శ్రీను, ఆనిఫ్, విజయకుమార్, హేమంత్, వెంకటరావు పాల్గొన్నారు.

మర్రిపాలెం : జీవీఎంసీ 49వ వార్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కార్పొరేటర్ అల్లు శంకరరావు జాతీయ జెండా ఎగురవేశారు. 50వ వార్డు మాధవధారలోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ జెండా ఎగురవేశారు. అనంతరం శ్రీ మాధవ యువజన సమాజం, గాయత్రి విద్యామందిర్‌లో జెండా ఆవిష్కరించారు. వరదరాజులు, రామారావు, శ్రీరామ్మూర్తి, ఏఎస్ నాయుడు, పప్పల సునీత, సనపల నారాయణ స్వామి, సరస్వతి, సుమతి పాల్గొన్నారు.

- 51వ వార్డు కళింగనగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎంఎస్ఆర్ పార్కు, గాంధీనగర్ ప్రాంతాల్లో జెండా ఎగురవేశారు.
- 53వ వార్డు మర్రిపాలెం జాతీయ రహదారి పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద వైఎస్సార్ సీపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని కార్పొరేటర్ బర్కత్ అలీ ఆవిష్కరించారు. గుజ్జు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
- 51వ వార్డులోని శ్రీ ముఖ స్కూల్‌లో ఏయూ ప్రొఫెసర్ అర్జున్ జెండా ఎగురవేశారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ దస్తగిరి పాల్గొన్నారు.
- 51వ వార్డు మాధవధార రవాణా కార్యాలయం వద్ద ఉన్న శ్రీపాద డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ రాజేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మౌలానా బీబీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

మహారాణిపేట : మురళీనగర్‌లోని సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ సంచాలకులు వి.మణిరామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్.కె.అలీం, జి.లావణ్య, రాజేష్, వి.దాసు, బి.కృష్ణ పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 45వ వార్డు సాలగ్రామపురం వద్ద గోల్డెన్ జూబ్లీ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు, వుమెన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వాణిశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

- 55వ వార్డు పరిధి గవర తాటిచెట్లపాలెంలో వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేటి గంగామహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వార్డు ప్రెసిడెంట్ దుప్పలపూడి శ్రీనివాసరావు, పులపా రవీంద్రనాథ్ ఠాగూర్, ద్వారం సంతోష్ కుమార్, శ్రీకాంత్, పోతల కన్నప్పడు, దొడ్డి అప్పారావు, బొడ్డేటి వెంకట్రావు, నరేంద్ర, రాము, మామిడి రాంబాబు పాల్గొన్నారు.
- 42వ వార్డు పరిధి రైల్వే న్యూకాలనీ, మరియదాస్ వీధి, చాకలిపేట, ఎరుకుమాంబ ఆలయ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వెంకటేష్, శివ, గణేష్, మాధవ, సబ్బి నూకరాజు, తిరుపతిరావు పాల్గొన్నారు.

సీతమ్మధార : బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. నజీర్, శ్యామలదీపిక పాల్గొన్నారు.

- ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో చైర్మన్ పృధ్వీరాజ్ ఇమ్మిడి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల వేషాధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డి.చంద్రం, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏవీఎల్ ప్రసన్నకుమార్, సీజీఎంలు సుమన్ కళ్యాణి, వి.విజయలలిత, బి.రామచంద్ర ప్రసాద్, ఎస్.మసిలామణి పాల్గొన్నారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని స్కూల్‌లో చదువుతున్న విద్యార్థి జాక్స్ రెడ్డి జాతీయ జెండాతో ఆకట్టుకున్నాడు.
- సీతమ్మధారలోని క్షత్రియ కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో డి.తిరుపతిరాజు, ఏఎల్ ఎన్‌రాజు, డీఎస్‌పీ వర్మ, హరి వర్మ, 14వ వార్డు కార్పొరేటర్ కటారి.అనిల్‌కుమార్‌రాజు, శ్రవణ్ వర్మ పాల్గొన్నారు.
- ఫోర్తుటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎస్.విజయకుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌ఐ జి.వెంకటరావుతోపాటు సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఫోర్తుటౌన్ పోలీస్ స్టేషన్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి సుధకు జాయింట్ కమిషనర్ ఫకీరప్ప ప్రశంసాపత్రం అందించారు.
- సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో కళా ఆస్పత్రి అధినేత పి.వి.రమణమూర్తి, కళావతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ మనోజ్ పాల్గొన్నారు. జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీ ఎ.త్రినాథ్, ఆర్ఐ, ఇబ్రహీం పాల్గొన్నారు.



అక్కయ్యపాలెం కార్మిక శాఖ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డీసీఎల్ సునీత



బుల్లయ్య కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న కరస్పాండెంట్ మధుకుమార్



ఎన్జీజీవోస్ కాలనీ హైస్కూల్లో జెండా ఎగురవేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు



మదర్ ఇండియా వెల్ఫేర్ ట్రస్టు కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న సభ్యులు



పరిషత్‌కు సేవలందించిన వారిని సత్కరిస్తున్న సన్యాసిరాజు



వాగ్దేవి పాఠశాలలో చిన్నారుల వేషధారణలు



వాకర్స్ పార్కులో సెల్యూట్ చేస్తున్న చంద్రమౌళి, తదితరులు



బహుమతులు అందుకున్న విజేతలతో వైశాఖి స్పోర్ట్స్ పార్కు ప్రతినిధులు



జెండా ఆవిష్కరిస్తున్న నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు



జెండాకు సెల్యూట్ చేస్తున్న ఉపాధ్యాయులు



శ్రీపాద డిగ్రీ కాలేజీ ఆవరణలో ఎగురవేసిన జెండా



జెండా ఆవిష్కరిస్తున్న 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్



జాతీయ జెండా ఎగురవేస్తున్న 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు



అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకల్లో స్థానికులు



చిన్నారులకు చాక్లెట్లు పంచుతున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ



జెండా ఆవిష్కరిస్తున్న బర్కత్ అలీ, గుజ్జు వెంకట రెడ్డి



స్వాతంత్ర్య వేడుకల్లో ఫోర్త్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐలు ఉమామహేశ్వరరావు, వాణిశ్రీ



విద్యార్థులకు బుక్స్, పెన్నులు అందజేస్తున్న నాయకులు



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, తదితరులు



జెండా ఆవిష్కరిస్తున్న సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మణిరామ్



గవర తాటిచెట్లపాలెంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బొడ్డేటి గంగామహేష్



స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



ఎస్‌ఐకు బహుమతి అందజేస్తున్న ఫోర్తుటౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్.విజయకుమార్



ఫోర్తుటౌన్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ క్రాంతి సుధకు ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్



ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో వేడుకల్లో కళా హాస్పిటల్ అధినేత పి.వి.రమణమూర్తి, కళావతి



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

నిస్వార్థ సేవలకు గుర్తింపు



పోర్టు చైర్మన్ ఎం.అంగముత్తు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జి.రత్నమణి తదితరులు



పురస్కారం అందుకుంటున్న సచివాలయ సెక్రటరీ నాగేశ్వరరావు

సీతంపేట : స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా విధుల్లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేశారు. గోల్డెన్ జూబ్లీ పోర్టు ఆస్పత్రిలో సిస్టర్ ఇన్‌చార్జిగా సేవలందిస్తున్న గూడపాటి రత్నమణి ఉత్తమ ఉద్యోగినిగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

సచివాలయ సిబ్బందికి పురస్కారం

తాటిచెట్లపాలెం : ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల జీవీఎంసీ 45వ వార్డు నరసింహనగర్ – 2 సచివాలయంలో వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న గుణుపూడి నాగేశ్వరరావు ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ హరేందిర ప్రసాద్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా పోలీస్ బ్యారక్స్‌లో అందుకున్నారు.

రెల్లి కులస్తులకు న్యాయం జరగాలి



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రెల్లికుల సంఘ నాయకులు

డాబాగార్డెన్స్: ఎస్సీ వర్గీకరణలోనైనా రెల్లి కులస్తులకు న్యాయం జరగాలని పలువురు రెల్లికుల సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఏవీఎన్ కళాశాల సమీపాన రెల్లి వీధి అంబేడ్కర్ కల్యాణ మండపంలో గురువారం ఎస్సీ వర్గీకరణ అంశంపై రెల్లి, రెల్లి ఉప కులాల రాష్ట్ర నాయకులు సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశాబ్ద కాలంగా రెల్లీలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సమావేశాలు, ర్యాలీలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు రెల్లీల మొర వినిపించాలని తీర్మానించారు. రెల్లి నాయకుడు ఎస్.కల్యాణ ముని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జాతీయ, రాష్ట్ర రెల్లి నాయకులు డాక్టర్ డి. ఆడమ్స్, కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, వై. శ్రీనివాసరావు, ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, పాడుగు కుమార్, మధు, బండి ఆది సురేంద్ర, బంగారి రవి శంకర్, కొట్నాన రవికుమార్, ఆకుల మాలతి, నీలాపు వెంకట్రావు, ప్రసాద్, డాక్టర్ వడ్డాది సరోజిని, గోవిందరాజులు పాల్గొన్నారు.

మెస్‌లో ఆహార నాణ్యత పరిశీలన

విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలల మెస్‌లో ఆహార నాణ్యతను చీఫ్ వార్డెన్ ఆచార్య ఎస్.హరినాథ్ స్వయంగా పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం మెస్‌కు వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతను నేరుగా చూశారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. విద్యార్థులతో కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు.